జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, ఫిబ్రవరి 9, 2026 పేజీలు: 7

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా

# నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



## అంధుల ఇండ్లు కూలగొట్టినోళ్లు వస్తున్నారు..

# ఓటుతో బుద్ధి చెప్పండి!

- కాంగ్రెస్‌పై మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ ఘాటు విమర్శలు-కాలనీల్లో విస్తృత ప్రచారం
- బీఆర్ఎస్‌కు మేయర్ పదవి ఇస్తే మహబూబ్‌నగర్ అభివృద్ధి వేగవంతమవుతుందని హామీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లి, పాతపాలమూరు, శివశక్తి నగర్, భగీరథ కాలనీ, వీరన్నపేట్, ప్రేమ్‌నగర్, సద్దలగుండు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు



## కమిటీ సమష్టి నిర్ణయం మేరకే

# టికెట్ల కేటాయింపు

-కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ తట్టుకోలేక మాజీ మంత్రి వ్యాఖ్యలు
- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న విపరీతమైన ఆదరణను చూసి తట్టుకోలేక మాజీ మంత్రి ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేటర్ టికెట్లను ఎమ్మెల్యే ఒంటరిగా నిర్ణయించారనే మాజీ మంత్రి ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, పార్టీ కమిటీ సమష్టి నిర్ణయం మేరకే అన్ని డివిజన్లకు టికెట్ల కేటాయింపులు జరిగాయని తెలిపారు. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో మాజీ మంత్రి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే కృషి

# చివరి దశకు ప్రచారం




- కొన్ని గంటల్లో.. మైకుల మౌనం.. దావతుల జోరు
- ఇంటింటికి మాంసం, బాస్మతి బియ్యం, మద్యంసీసాలు
- మున్సిపాలిటీల్లో వేడెక్కిన రాజకీయాలు
- ప్రధాన పార్టీల నేతలకు సవాల్

మహబూబ్‌నగర్(ప్రజాజ్యోతి)

బల్దియా ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. మరికొన్ని గంటల్లో మైకులు మౌనం దాల్చానున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటల వరకు ప్రచార సమయం ఉండడంతో మున్సిపాలిటీల్లో రాజకీయం వేడెక్కింది. బరిలో ఉన్న ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా గెలుపు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆదివారం కావడంతో ఓటర్లను ఆకర్షించడానికి మాంసం, మద్యం, కూల్‌డ్రింక్స్,

### పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా

# నిర్వహించాలి



గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు తమ సొంత పురపాలికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఆదివారం గద్వాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ కు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని, వారికిచ్చిన ఫామ్ లలో వివరాలను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ వద్ద సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు.పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోని వారి వివరాలను,ఎంతమంది వినియోగించుకున్నారో వివరాలను సంబంధిత రిజిస్టర్లో నిబంధనల ప్రకారం నమోదు చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.మునిసిపాలిటీలో వార్డుల వారీగా ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వచ్చిన వారి వివరాలు సరిచూసుకోవాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్ బాక్స్ కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు వేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్స్ ప్రక్రియ పూర్తయ్యాక ఆయా వార్డుల వారీగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్స్ ను సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు అప్పగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,మాస్టర్ ట్రైనర్స్ వెంకటేష్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

### అంధుల ఇండ్లు కూలగొట్టినోళ్లు వస్తున్నారు..

# ఓటుతో బుద్ధి చెప్పండి!



ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల ఇళ్లను కూలగొట్టడానికి వచ్చినవారే ఇప్పుడు ఓట్లు అడగటానికి వస్తున్నారని వారికి మీ ఓటు తో బుద్ధి చెప్పండి అని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. అర్ధరాత్రి ఇళ్లను కూల్చివేతలకు పాల్పడినప్పుడు తాము ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేశామని గుర్తు చేశారు. మైనారిటీ, క్రిస్టియన్ విద్యార్థుల చదువుకోసం నిర్మించిన మైనారిటీ గురుకులాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్యలోనే నిలిపివేశారని ఆరోపించారు. రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేలుగా పెంచుతామని హామీ ఇచ్చి మోసం చేశారని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పనిచేశాయని, ఈసారి కూడా రెండు పార్టీలు కలిసి వస్తున్నాయని, వాటికి గట్టి సమాధానం ఇవ్వాలని కోరారు.

గతంలో 15 రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు వచ్చేదని, బీఆర్ఎస్ పాలనలో ప్రతిరోజూ నీటి సరఫరా చేశామని తెలిపారు. ప్రస్తుతం కనీసం నీటిని శుద్ధి చేసి ఇవ్వడం కూడా లేదని విమర్శించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మహబూబ్‌నగర్ వెనుకబాటుకు వెళ్లిందన్నారు. మేయర్ పదవిని బీఆర్ఎస్‌కు అప్పగిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని, కాలనీల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ రోజు వరకు అప్రమత్తంగా ఉండి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# కమిటీ సమష్టి నిర్ణయం మేరకే టికెట్ల కేటాయింపు

వల్లే మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌గా రూపుదిద్దుకుందని, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో అంతా ఐక్యంగా ఉన్నామని, ప్రతి నిర్ణయం సమష్టిగా తీసుకుంటామని తెలిపారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు కూడా అభివృద్ధి కోసం కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ప్రతిపక్షాల ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి సీనియర్ నాయకులను ఇన్‌చార్జీలుగా నియమించామని వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు ప్రచారం

ముమ్మరం చేయడానికి జనం కోసం నానా తంటాలు పడుతున్నారు. మున్సిపాలిటీల్లో ప్రచారానికి జనం దొరకక లేబర్ అడ్డాలపై గ్రామీణ ప్రాంతాల కూలీలను ప్రచారానికి ఉపయోగిస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధానంగా పోటాపోటీగా ప్రచారం జరుగుతోంది. అభ్యర్థులు తమ ప్రాబల్యాన్ని చాటుకోవడానికి భారీ జన సమీకరణతో ప్రచారం చేస్తున్నారు. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో అభ్యర్థులు రాజకీయ కూలీల కోసం భారీగా ఖర్చు పెడుతున్నారు.. ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతో పాటు రూ.500 ఇస్తున్నారు. పురుషులకు అదనంగా మద్యం అందిస్తున్నారు. పట్టణాలకు భవన నిర్మాణాలు, ఇతర పనుల కోసం వచ్చే కూలీలను లేబర్ అడ్డాల నుంచి ప్రచారానికి పార్టీలు తీసుకుని వెళ్తుండడంతో రోజువారి పనులకు బ్రేక్ పడింది. రోజు కూలి పని దొరకని వారికి ఎన్నికల ఉపాధి ఊరటనిస్తున్నా అనేక పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్డుల్లో ఉండే మహిళలు కూడా బీడీలు, దుస్తులు కుట్టడం వంటి పనులను వదిలి ప్రచారానికి వెళ్తున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి అభ్యర్థులు చేస్తున్న ప్రయత్నాలు ఎలా ఉన్నా కొందరు అభ్యర్థులకు ప్రచారానికి కూలీలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి కూడా సిద్ధపడి ప్రచారానికి పిలుస్తున్నారు. అభ్యర్థులు మాత్రం గెలుపే లక్ష్యంగా ఖర్చుకు వెనకాడడం లేదు.

బాస్మతి బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎన్నికల నిఘా బృందాలు, పోలీస్ నిఘా ఉన్నప్పటికీ రెండు మున్సిపాలిటీల్లో దావతుల జోరు.. మద్యం పంపిణీతో ప్రచారం హోరుగా మారింది.

ప్రలోభాల ప్రయత్నాలు..

ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో రెండు మున్సిపాలిటీలో అభ్యర్థులు చివరి ప్రయత్నంగా ప్రలోభాలకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే ఓటర్ల ఫోన్ నంబర్లు సేకరించుకున్న అభ్యర్థులు నేరుగా డబ్బులు వారికే అందించే విధంగా ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చర్చించుకుంటున్నారు. చివరి రెండు రోజులు మద్యం, నగదు పంపిణీపైనే అభ్యర్థులు దృష్టి పెట్టిన నేపథ్యంలో పోలీస్ నిఘాను పెంచారు.

లేబర్ అడ్డాలు ఖాళీ..

మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార పర్వం చివరి అంకానికి చేరుకుంది. కేవలం రెండు రోజులే ప్రచారానికి గడువు ఉండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని



## 3 రోజులు లిక్కర్ షాపులు బంద్

తెలంగాణ లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల, 11, 13, 16 తేదీల్లో లిక్కర్ షాపులు పూర్తిగా బంద్ కానున్నట్లు సమాచారం.


ఎన్నికల నిబంధనలు రేపటి సాయంత్రం నుంచే అమలులోకి


ఇక ఈ నెల, 11న ఎన్నికలు, 13న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. ఎన్నికల నిబంధనలు రేపటి సాయంత్రం నుంచే అమలులోకి వస్తాయని ఎన్నికల అధికారులు తెలిపారు. 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.



# ఏడో వార్డ్ అభ్యర్థి.. అనంత అలివేలమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

- వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం
- మౌలిక వసతులకు కృషి చేస్తాం
- అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డ్ అభ్యర్థి అనంత అలివేలమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చెన్నకేశవ ఆలయ వద్ద, అభ్యర్థి కాలనీ వాసులతో కలిసి కాలనీలో కలియ తిరుగుతూ ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏడవ వార్డు అభ్యర్థి అనంత అలివేలమ్మను మీ అమూల్యమైన ఓటును 11వ తేదీ నాడు చేతి గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా అలివేలమ్మను గెలిపిస్తే కాలీనీలో ఉన్న మౌలిక వసతులు అయిన సిసి రోడ్లు, డ్రైనేజీ కరెంట్తో పాటు విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి వార్డు అభివృద్ధి పరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఏది ఏమైనా కాలనీవాసులు ఒక్క మారు మా అభ్యర్థిని గెలిపించాలని కాలనీ వాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో హనుమాన్ దేవాలయం పూనమ్ ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా చెన్నకేశవ ఆలయం వద్ద ముఖద్వారం ఏర్పాటుతోపాటు సిసి రోడ్ కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రధాన సమస్య మైన బుడుగజంగాలకు పట్టాలిస్తామన్నారు. కాలనీలో ముత్యాలమ్మ గుడి ఏర్పాటుతోపాటు స్కూల్లో 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు తమను ఓటు వేసి గెలిపిస్తే.. పదవ తరగతి వరకు స్కూల్ ని అప్గ్రేట్ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అభ్యర్థి మాట్లాడుతూ ఒక్క మారు 7వ వార్డ్ అభ్యర్థి అనంత అలివేలమ్మను తమ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కౌన్సిలర్ అభ్యర్థి అనంత అలివేలమ్మ కాలనీవాసులకు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏడవ వార్డు యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, చంద్రయ్య, బాలస్వామి, మల్లేష్, వేముల రాములు, బాలామసి కాశన్న, గుడ్ల నర్వ మల్లేష్, మల్లేష్ యాదవ్ యువకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు

## బిజెపి పార్టీకి ఓటు వేసి తనను ఏడవ వార్డు కౌన్సిలర్గా ఎంపిక చేయండి



**కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి**

బిజెపి పార్టీ అభ్యర్థిగా కొల్లాపూర్ మున్సిపాలిటీలోని ఏడవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థి ఉడత శిరీష (మాధవి) ఏడవ వార్డులో ఆదివారం రోజు విస్తృతంగా ప్రచారం చేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవవార్డులో ఉడుత శిరీష ఆమె మద్దతుదారులు వార్డులోని ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటూ వారికి నమస్కరిస్తూ ఏడవ వార్డు కౌన్సిలర్గా పోటీ చేస్తున్న తన గుర్తు కమలం గుర్తు అని, కమలం గుర్తుపై ఓటు వేసి తనను ఏడవార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ఉడుత శిరీష ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## నరువలో రోడ్డు పొడవునా నైన్ మీటర్ పోల్స్తో విద్యుత్తు మరమ్మత్తులు



**నర్వ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్లుగా చిన్న తంబాలకు చిక్కుముడిలా ఉన్నచిన్న విద్యుత్ వైర్లను వేరువేరుగా చేస్తూ ఎంపీడీవో ఆఫీసు నుండి గజలమ్మ కాలనీ వరకు ఉన్నటువంటి ఏడు మీటర్ల పాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 9 మీటర్ల స్తంభాలను అమరుచుతూ విద్యుత్తు మరమ్మత్తులు చేపట్టారు, ఈపాల్గొన్నారు మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలిగింది, ఇట్టి పనుల వద్ద ఏఈ రాజేందర్ గౌడ్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు

## పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటింపు

- ఫిబ్రవరి 11న మహబూబ్నగర్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల్లో ప్రభుత్వ--ప్రైవేట్ కార్యాలయాలకు సెలవు

**మహబూబ్నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికలు నోటిఫై చేసిన ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థలు, ఇతర అవసరమైన భవనాలను ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 10 (పోలింగ్ ముందు రోజు), ఫిబ్రవరి 11 (పోలింగ్ రోజు) తేదీల్లో కూడా సెలవు పాటించాలని ఆదేశించారు. ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు, వ్యాపార సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా స్థానిక సెలవు వర్తింపజేశారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1881 ప్రకారం పోలింగ్ రోజు అధికారిక సెలవుగా పరిగణించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు సంబంధిత ప్రాంతాల్లో మద్యం అమ్మకాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# 21వ డివిజన్లో వికసిస్తున్న కమలం

- బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్కు పెరుగుతున్న ప్రజా మద్దతు
- ఇంటింటి ప్రచారానికి ఉత్సాహ స్పందన

**మహబూబ్నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్లో బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్కు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. డివిజన్ వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే నాయకత్వం అవసరమని, కేంద్ర ప్రభుత్వ పథకాలను డివిజన్కు తీసుకువచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. "మన డివిజన్ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది... కమలం గుర్తుకు ఓటు వేస్తేనే మార్పు సాధ్యం" అంటూ గుండ సంతోష్ ఓటర్లను ఆకర్షిస్తున్నారు.



యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. డివిజన్లో బీజేపీకి అనుకూల వాతావరణం కనిపిస్తోందని, ఈసారి కమలం జెండా ఎగురవేయడం ఖాయమని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె టియుసిఐ పోస్టర్ ఆవిష్కరణ

**నర్వ ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ సంఘంలో ఉన్న కార్మిక వర్గం అందరూ పాల్గొనాలని టి యు సి ఐ సమ్మె గోడపత్రికలను ఆదివారం నారాయణ పేట జిల్లా నర్వష్ట్ర మండలం యాంకి గ్రామపంచాయతీ ముందు టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్ గ్రామపంచాయతీ వర్కర్లు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ హక్కుల్ని ఆరించడానికి, కుదించడానికి రద్దు చేయడానికి పూనుకున్న బిజెపి పార్టీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి పెట్టుబడుదారులకి దాసోహం అయ్యారని ఎద్దేవా చేశారు. గత 11 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ రైతంగానీ,కార్మికులు, ప్రజలను వంచించిందని ఎద్దేవా చేశారు. కావున సమ్మె రోజు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపట్నం శీను , ఉప్పరి నవీన్, ఎల్లప్ప ,ఆనంద్ , ఆజప్ప తదితరులు పాల్గొన్నారు



# కులమతాలకు తావులేదు... అభివృద్ధే లక్ష్యం

**– 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పటేల్ సంగీత జోరుగా ఇంటింటి ప్రచారం**





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
"కులమతాలు వద్దు... అభివృద్ధి ముద్దు" అనే నినాదంతో 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటేల్ సంగీత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికులతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు, పేదల సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో జరిగిన పనులను గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి తీసుకురావడానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి వర్గానికీ లబ్ధి చేకూరిందని, కులమత భేదాలు లేకుండా అందరికీ సమానంగా సేవలందించడం తమ పార్టీ ప్రత్యేకత అని తెలిపారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పటేల్ సంగీతకు మద్దతుగా నినాదాలు చేశారు. డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. కులమతాలు వద్దు అభివృద్ధి ముద్దు అనే నినాదం తో
7 వ డివిజన్ లో బీఆర్ ఎస్ పార్టీ తరపున పటేల్ సంగీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్ ను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడిగారు రెండవసారి బరిలో దిగిన పటేల్ సంగీత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గొల్లబండ తండాలో కాంగ్రెస్ జోష్

**-ఎమ్మెల్యే యెన్నం ప్రచారం**

**– మారేపల్లి సురేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ప్రజలకు పిలుపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో గొల్లబండ తండాలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా జరిగింది. ఈ ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొని 41 వ డివిజన్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులను కలిసి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండా అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన ఇందిరమ్మ ఇండ్లు, చిన్నారుల కోసం చిల్డ్రన్ పార్క్, యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, మెరుగైన రహదారులు, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ వంటి మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల హామీలు కేవలం మాటల్లో కాకుండా పనిలో చూపిస్తామని స్పష్టం చేశారు.మారేపల్లి సురేందర్ రెడ్డి ప్రజలతో ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని, గతంలోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. అభివృద్ధి కోసం పని చేసే నాయకత్వాన్ని



ఎన్నుకోవాలని, ఈసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. గొల్లబండ తండాలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆధ్య మొదటి స్థానం






**నర్వ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి**
శిహాన్ జాఫర్ ఖాద్రి మెమోరియల్ సహకారంతో మక్తల్ నియోజకవర్గ కేంద్రం లోని వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించిన 25 వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2026 లో నారాయణ పేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన మల్లన్ కోడ్ ఆధ్య కరాటేలోని కటా విభాగంలో మొదటి స్థానం సాధించింది.రాయికోడ్ గ్రామానికి చెందిన ఆధ్య మక్తల్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో 2వ తరగతి చదువుతోంది.ఆధ్య ప్రారంభం నుండే కరాటేపై ఆసక్తిని పెంచుకున్నది.మక్తల్ లో మాస్టర్ సలీం గారి దగ్గర మరియు శ్రీ చైతన్య పాఠశాలలో తగిన శిక్షణ పొందింది. ఇంతకుముందు కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సౌత్ ఇండియా లెవెల్ పోటీలలో కటా కరాటే విభాగంలో ఆధ్య మొదటి స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నది.

ఆదివారం మక్తల్ లో నిర్వహించిన 25వ జాతీయ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానంలో నిలిచింది.కరాటేలో మొదటి స్థానం సాధించిన ఆధ్యను ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,తోటి విద్యార్థిని విద్యార్థులు ప్రశంసించారు.

## పోలింగ్ స్లిప్పుల పంపిణీ వేగవంతం చేయండి

**– పదవ తరగతి విద్యార్థులు భయపడకుండా చదువుపై దృష్టి పెట్టాలి**
**– అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్లిప్పుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ ఆదేశించారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని వీరన్నపేట, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో పోలింగ్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఎన్నికల సిబ్బందికి అవసరమైన సామగ్రి పంపిణీ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, ప్రతి ఓటరికి సకాలంలో స్లిప్పులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం కోయిలకొండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, పదవ తరగతి విద్యార్థినిలతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో భయపడకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని విద్యార్థినిలకు ప్రోత్సాహం అందించారు. పర్యటన ముగింపు సందర్భంగా విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారి చదువులపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.

## ఆర్‌డియస్ కెనాల్‌కి సాగునీటి రాక

**-అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో**






**అయిజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 8:**
అలంపూర్ నియోజకవర్గంలో గత మూడు రోజుల క్రితం ఐజ,వడ్డపల్లి,రాజోలి మండల ప్రాంతాల రైతులు ఆర్డీఎస్ అధికారులను కలిసి ఆర్డీఎస్ ఆయకట్ట రైతులకు సాగునీటిని అందించాలని ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి,మాన్ దొడ్డి సర్పంచ్ బాబురావు ఆ ప్రాంత రైతులువిన్నవించుకోవడం జరిగింది.అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర నీటి ప్రధాన శాఖ అధికారులతో మాట్లాడి 3000 క్యూసెక్కుల నీటి చొప్పున పది రోజులపాటు ఇండెంట్ ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది.అందుకు అనుకూలంగానే తెలంగాణకు సాగు నీరు చేరుకుంది.ఐజ,రాజోలి, వడ్డేపల్లి ప్రాంత రైతులు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి మాన్దొడ్డి సర్పంచ్ బాబురావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 22వ డివిజన్‌లో గులాబీ జోరు

**- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతిభ నరేందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం**

**-అభివృద్ధే అజెండా**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 22వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రతిభ నరేందర్ గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి పార్టీ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, డివిజన్‌ను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ న్యాయం జరిగిందని, అదే స్ఫూర్తితో ప్రజల సేవలో కొనసాగుతానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిపిస్తే అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు.

ప్రచారంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలు చేశారు. 22వ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# యువత--మహిళల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ దూకుడు





**- 30వ డివిజన్‌లో లక్ష్మీదేవి గౌడ్ విజయం దిశగా ప్రచారం జోరుగా**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి ) :**

మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఉత్సాహభరితంగా సాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి గౌడ్ గెలుపే లక్ష్యంగా ఆమె భర్త యాదిగిరి గౌడ్ చేపట్టిన ఇంటింటి ప్రచారం డివిజన్ అంతటా రాజకీయ చైతన్యాన్ని రగిలిస్తోంది. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటిస్తున్నారు.

డివిజన్‌లోని ప్రతి కాలనీ, ప్రతి వీధి కాంగ్రెస్ నినాదాలతో మారుమోగుతోంది. యాదిగిరి గౌడ్ వెళ్లిన ప్రతి చోట యువకులు హర్షధ్వానాలతో స్వాగతం పలుకుతుండగా, మహిళలు ఆశీర్వాదాలు అందిస్తూ ఘన విజయం సాధింపజేస్తామని భరోసా ఇస్తున్నారు. ఎస్సీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలతో పాటు అన్ని సామాజిక వర్గాలు ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్‌కు అండగా నిలవడం ఈ ప్రచారానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రచార సందర్భంగా యాదిగిరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, పేదల సంక్షేమమే తమ ధ్యేయమని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల భద్రత, యువతకు ఉపాధి అవకాశాలు, బీసీ--ఎస్సీ--మైనారిటీల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రచారం అనంతరం స్థానిక పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అబ్దుల్ ఖాదర్ దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ విధానాలకు ఇది నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో చెన్న కేశవులు, శంషోద్దీన్ సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 30వ డివిజన్‌లో ప్రజల మద్దతు పూర్తిగా కాంగ్రెస్ వైపే ఉందని, ఈసారి లక్ష్మీదేవి గౌడ్ విజయం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు- 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# 29వ డివిజన్‌లో కారు జోరు

**- బీఆర్ఎస్ అభ్యర్థి రాహాత్ సుల్తానాకు పెరుగుతున్న మద్దతు**

**- ఇంటింటి ప్రచారంలో దూకుడు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పార్టీ అభ్యర్థి రాహాత్ సుల్తానాకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ ఎన్నికల గుర్తైన కారు గుర్తుకు ఓటు వేయాలని నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు అఫ్సర్ దూకుడుగా ప్రచారం చేపట్టి కాలనీలు, వీధుల్లో తిరుగుతూ రాహాత్ సుల్తానా గతంలో చేసిన సేవలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. డివిజన్‌లో మౌలిక వసతుల మెరుగుదల, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు.ప్రచారంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించారు. గత పాలనలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కే అవకాశం ఇవ్వాలని అఫ్సర్ కోరారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని, ఈసారి రాహాత్ సుల్తానా విజయం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 30వ డివిజన్‌లో బీఎస్పీ దూకుడు

**- అభ్యర్థి ఖాజా బి ఇంటింటి ప్రచారం**

**- ఏనుగు గుర్తుకు ఓటేయాలంటూ విజ్ఞప్తి**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి ఖాజా బి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆమెతో పాటు కుమారుడు జబ్బార్ కూడా చురుగ్గా పాల్గొంటూ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. బీఎస్పీ ఎన్నికల గుర్తైన ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఖాజా బిని గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఖాజా బి మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ ఎల్లప్పుడూ బహుజన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం పోరాడే పార్టీ అని పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీలు, పేదలు, మహిళల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వస్తానని హామీ ఇచ్చారు.

జబ్బార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకత్వం ఖాజా బికే సాధ్యమని, యువత మరియు మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. బీఎస్పీకి డివిజన్‌లో అనుకూల వాతావరణం ఏర్పడిందని అన్నారు. ప్రచారంలో స్థానిక బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఖాజా బికి మద్దతు తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందనతో ఈసారి 30వ డివిజన్‌లో బీఎస్పీ విజయం ఖాయమని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.



# 6వ డివిజన్‌లో కమలం జోరు

**- బీజేపీ అభ్యర్థి మిట్ట మిది బాలరాజ్ ఇంటింటి ప్రచారం**

**-ఎంపీ డీకే అరుణ సహకారంతో అభివృద్ధి హామీ**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 6వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి మిట్ట మిది బాలరాజ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ వ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి కమలం గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులను భారీగా మంజూరు చేయించుకుని డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పన వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధే తమ అజెండా అని, డివిజన్ అభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలరాజ్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. వ డివిజన్‌లో బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



# 30వ డివిజన్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం

## - స్వతంత్ర అభ్యర్థి తహేసిన్ సుల్తానా ప్రచారం వేగం
## - ఎయిర్ కండిషనర్ గుర్తుకు మద్దతు కోరుతూ ఇంటింటి పర్యటన



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో) :** మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి తహేసిన్ సుల్తానా ఎన్నికల ప్రచారంతో రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఆమె గెలుపే లక్ష్యంగా షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. ఎన్నికల గుర్తైన ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీలు, వీధుల్లో తిరుగుతూ డివిజన్‌లో ఉన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, పారిశుధ్య లోపాలు వంటి అంశాలను ప్రజలతో చర్చించి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తహేసిన్ సుల్తానా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారని షేక్ ఉమర్ తెలిపారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేస్తున్నారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేసే నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నట్లు ప్రచార బృందం పేర్కొంది. ప్రజల నుంచి లభిస్తున్న స్పందనతో తహేసిన్ సుల్తానా విజయంపై నమ్మకం పెరుగుతోందని అనుచరులు తెలిపారు. ఎయిర్ కండిషనర్ గుర్తుతో సాగుతున్న ఈ ప్రచారం 30వ డివిజన్‌లో పోటీని మరింత ఆసక్తికరంగా మార్చిందని స్థానికంగా చర్చ సాగుతోంది.

# ప్రజల మధ్యకు అహ్మద్ అలీ సన్ ప్రచారం

## - డివిజన్ 28లో ఆపిల్ గుర్తుకు పెరుగుతున్న ఆదరణ
## - స్వతంత్ర అభ్యర్థి సారియా తబస్సుమ్‌కు అనుకూల స్పందన




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో) :** మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 28లో స్వతంత్ర అభ్యర్థి సారియా తబస్సుమ్ సహాబా ఎన్నికల ప్రచారం రోజురోజుకీ ఊపందుకుంటోంది. ప్రజల మధ్యకు వెళ్లి అహ్మద్ అలీ సన ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తున్నారు. కాలనీలు, వీధులు, బస్తీల్లో తిరుగుతూ అభ్యర్థి లక్ష్యాలు, అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆపిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ, డివిజన్ సమస్యలపై స్పష్టమైన అవగాహనతో సారియా తబస్సుమ్ ముందుకు వస్తున్నారని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పనిచేసే స్వతంత్ర నాయకత్వం అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలు వినేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలిగా సారియా తబస్సుమ్‌కు మంచి పేరు ఉందని స్థానికులు పేర్కొన్నారు. అహ్మద్ అలీ సన మాట్లాడుతూ డివిజన్ 28 అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, గెలిచిన వెంటనే ప్రజలతో కలిసి పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందనతో స్వతంత్ర అభ్యర్థికి అనుకూల వాతావరణం ఏర్పడుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# 28వ డివిజన్‌లో గౌసియా బేగం ఇంటింటి ప్రచారానికి ఘన స్పందన

## - భర్త ఎం.డి. జమీల్‌తో కలిసి పర్యటన
## -బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో) :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గౌసియా బేగం ఇంటింటి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగుతోంది. ఆమె భర్త ఎం.డి. జమీల్‌తో కలిసి కాలనీలు, వీధుల్లో తిరుగుతూ ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తుండటంతో ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది.

ప్రచారంలో భాగంగా స్థానికులతో మమేకమవుతూ డివిజన్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా గౌసియా బేగం మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఇంటింటి ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు. ప్రజల సమస్యలు వినేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వమే అవసరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఎం.డి. జమీల్ కూడా ప్రజలతో మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

28వ డివిజన్‌లో బ్యాటరీ టార్చ్ గుర్తుతో సాగుతున్న ఈ ప్రచారం స్వతంత్ర అభ్యర్థికి అనుకూల వాతావరణాన్ని సృష్టించిందని, గౌసియా బేగం విజయంపై ఆశలు పెరిగాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రజల విశ్వాసమే తమ బలం అని గౌసియా బేగం, జమీల్ ధీమా వ్యక్తం చేశారు.



# బెక్కెం నుంచి శ్రీశైలానికి శివస్వాముల మహా పాదయాత్ర



**చిన్నంబావి, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామానికి చెందిన శివస్వాములు ఆదివారం భక్తి వాతావరణంలో శ్రీశైలానికి మహా పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని బెక్కేశ్వర శివాలయంలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భజనలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. తరువాత ఇరుముడులు కట్టుకొని భాజా భజంత్రీల మధ్య గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా సాగి శ్రీశైలానికి పాదయాత్రను ప్రారంభించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బెక్కెం నుంచి శ్రీశైలానికి శివభక్తులు పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి నరేష్తో పాటు శివస్వాములు శివశంకర్, శివప్రసాద్, శ్రీనివాసులు, జానకిరామ్, వెంకటేష్, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 41వ డివిజన్‌లో
# లక్ష్మి నరేష్ ప్రచారం

### - కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ ఘాటు విమర్శలు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో) :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి నరేష్ ఆది వారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలు, బస్తీలు, ప్రధాన వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమ పార్టీ విధానాలను వివరించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి నరేష్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని, ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపారు. డివిజన్‌లో లక్ష్మి నరేష్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఎన్నికల వేళ 41వ డివిజన్‌లో పోటీ మరింత రసవత్తరంగా మారుతోంది.



# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### – 41వ డివిజన్‌లో స్వప్న లక్ష్మణ్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం




**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
నిజమైన అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కె. స్వప్న లక్ష్మణ్ యాదవ్‌కు మద్దతుగా ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా కాలనీలు, వీధుల్లో తిరుగుతూ ఓటర్లను కలిసిన ఎమ్మెల్యే, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలనే ఆలోచన, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం స్వప్న లక్ష్మణ్ యాదవ్‌కు ఉందని తెలిపారు. అందరినీ కలుపుకొని పోయే నాయకత్వం ఆమెదని, డివిజన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తారని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకురాలిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 41వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# మోసాల మొండి చెయ్యిని నమ్మొద్దు



### ఇక కాంగ్రెస్ ను ఇంటికి పంపించేద్దాం ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి,ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**
మోసాల మొండి చెయ్యి కాంగ్రెస్ పార్టీని నమోదని మున్సిపల్ ఎన్నికల్లో చావు దెబ్బ కొట్టి ఇక ఇంటికి పంపించేద్దామని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం 12వ వార్డులోని కొలుకుల రవీందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ చేపట్టిన



అభివృద్ధి పనులు తప్పితే ఈ రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పని ఏంటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దొంగ హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్కు పట్టం కడితే నిట్ట నిలువునా మోసం చేసిందన్నారు. రెండేళ్లు కాంగ్రెస్ పాలన సాగిందన్నారు ఎన్నికలు రాగానే మళ్లీ అవే దొంగ హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ఒక్కొక్క పథకాన్ని నీరుగారుస్తూ నేడు కాంగ్రెస్ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తుందన్నారు అడ్డగోలుగా ఇచ్చిన హామీలు ఎప్పుడూ అమలు చేస్తారో చెప్పరు కానీ ఎన్నికలు వస్తే మాత్రం డైవర్స్ పాలిటిక్స్ మొదలు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి, భాస్కర్ రావు, కడారి కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయవంతంగా పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్

**ధన్వాడ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి)**
పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా ముగిసింది2002 సంవత్సరం నుంచి రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ టాలెంట్ టెస్ట్‌కు జిల్లా వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోంది ఈ ఏడాది నిర్వహించిన ఈ పోటీ పరీక్షకు ధన్వాడ మండలం నుంచి సుమారు 250 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరై పరీక్ష రాశారుఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ మనోభావాన్ని పెంపొందించి భవిష్యత్ విద్యా లక్ష్యాలను చేరుకునేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు ఈ పరీక్ష ఫలితాలను త్వరలోనే ప్రకటించి ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారుఈ పరీక్ష నిర్వహణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఉపాధ్యాయులు సికిందర్ చిన్న రాయుడు శ్రీనివాసులు అయ్యపు రెడ్డి రాకేష్ చంద్రశేఖర్ కృష్ణ కుమార్ రాజశేఖర్ గోవర్ధన్ పాల్గొని సహకరించారు

## కాంగ్రెస్‌తోనే పాలమూరుకు ప్రశాంతత,అభివృద్ధి

### – 7వ డివిజన్‌లో పత్తేపురం సత్యవతికి మద్దతుగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రచారం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 7వ డివిజన్ పరిధిలోని పోచమ్మ కాలని లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పత్తేపురం సత్యవతి తరపున జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదివారం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో భూకబ్జాలు, వేధింపుల కేసులు ఎక్కువగా ఉండేవని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మహబూబ్‌నగర్ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రత, పారదర్శక పాలనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ.2,000 కోట్ల నిధులు మంజూరు చేయిం చుకున్నామని, వాటితో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పత్తే పురం సత్యవతి కి మద్దతు తెలిపారు. 7వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.




# 46వ డివిజన్‌లో రసవత్తర పోరు...

### –గులాబీ జెండా దూసుకుపోతోంది!
### – బీఆర్ఎస్ అభ్యర్థి అర్షియా మెహర్‌కు పెరుగుతున్న ప్రజా మద్దతు
### – ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46వ డివిజన్ రాజకీయాలు రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. అన్ని పార్టీల మధ్య పోటీ తీవ్రంగా



ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అర్షియా మెహర్ దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు. గులాబీ జెండాతో సాగుతున్న ప్రచారం డివిజన్ అంతటా హోరెత్తిస్తోంది. ఇంటింటి ప్రచారం చేపట్టిన అర్షియా మెహర్ కాలనీలు, బస్తీలు, వీధుల్లో తిరుగుతూ ప్రజలను నేరుగా కలుస్తున్నారు. స్థానిక సమస్యలను విని పరిష్కార హామీలు ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలను త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టం చేస్తున్నారు.
మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ “పని చేసిన వారికే ఓటు” అనే నినాదంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి చేరువైన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేది గులాబీ పార్టీయేనని పేర్కొంటున్నారు. ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు భారీగా పాల్గొని అర్షియా మెహర్‌కు మద్దతు తెలుపుతున్నారు. ప్రతి కాలనీలో గులాబీ జెండాలు ఎగురుతుండటంతో డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యర్థి పార్టీలకు నేల జారిపోతుండగా, అర్షియా మెహర్ విజయం దాదాపు ఖాయమన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 46వ డివిజన్‌లో ఈసారి గులాబీ సునామీ సృష్టించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారు. అభివృద్ధి కోసం ఓటు వేయాలనే నినాదంతో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ముందుకు సాగుతున్నాయి.

